క్లుప్తంగా

సంప్రదాయాలకు ప్రతీక ఓనం



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

సూర్యాపేట : సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక ఓనం పండుగ అని చందనా గ్రూప్ విద్యాసంస్థల సలహాదికారి గుండా రమేష్ అన్నారు. ఓనం పర్వదినాన్ని ఆదివారం చందనా నర్సింగ్ కళాశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యార్థినులు వివిధ రకాల వంటకాలను తయారు చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పావని, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

గిరిబాబుకు పరామర్శ



పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అర్వపల్లి: మండల పరిధిలోని అడివెంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడు బొర్ర గిరిబాబు అనారోగ్యంతో సూర్యాపేటలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్ పరామర్శించారు.

కరపత్రాలు ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

నాగారం : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డి.కొత్తపల్లి గ్రామ సీనియర్ నాయకుడు వేముల పెద్దలింగయ్య ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ కోరారు. మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో ఈనెల -20న జరిగే పెద్దలింగయ్య వర్ధంతి సభ కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించి మాట్లాడారు. సభకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పోలేబోయిన కిరణ్, సంపెట కాశయ్య, బయ్యం లింగయ్య, దందోలు ధనుంజయ్య, సంపెట కృష్ణమూర్తి, కాసం వీరయ్య, నాతి ఉప్పలయ్య, గడుదల శ్రీను, నర్సింగ రమేష్, శేఖర్, వేముల గణేష్, రింగు శేఖర్, గోవర్ధన్, నర్సింహారావు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే



నివాళులర్పిస్తున్న నాయకులు

ఆత్మకూరు (ఎస్) (సూర్యాపేట): సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే అని ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆత్మకూర్, పాత సూర్యాపేట, తుమ్మల పెన్‌పహాడ్, బొప్పారం గ్రామాల్లో తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వీరులకు నివాళులర్పించి, మౌనం పాటించారు. సెప్టెంబర్ 17న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్రోహ దినంగా పాటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల నర్సక్క, కనుకుంట్ల సైదులు, డేగల వెంకటకృష్ణ ,నల్లగొండ నాగయ్య, దశరథ, నర్సిరెడ్డి పాల్గొన్నారు .

వేగవంతం చేయాలి



సభ్యత్వ నమోదులో పాల్గొన్న రామచంద్రయ్య

తిరుమలగిరి: బీజేపీ సభ్యత్వ నమోదును వేగవంతంగా పూర్తి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి ఇంచార్జి కడియం రామచంద్రయ్య అన్నారు. ఆదివారం మండలంలోని మామిడాల గ్రామంలో సభ్యత్వ నమోదును ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బంగార్‌రాజు,వేల్పుల శ్రీనివాస్, బొల్లు మల్లయ్య యాదవ్, నిలపు లింగయ్య, దంతాలపల్లి జ్యోతి, శ్రీరాములు, వట్టె వెంకన్న, వేముల భావనారుషి, బానోత్ కిషన్, బొమ్మెరబోయిన వెంకన్న, దంతాలపల్లి నర్సయ్య పాల్గొన్నారు.

రోడ్డు వేశారు.. బ్రిడ్జి మరిచారు

- బ్రిడ్జి నిర్మాణంలో జాప్యంతో తూర్పుతండా ప్రజలకు ఇబ్బందులు
- ఇటీవల భారీ వర్షాలకు చెరువు అలుగుపోయడంతో నిలిచిన రాకపోకలు



రహదారిపై ఉధృతంగా వెళ్తున్న చెరువు అలుగు



తండాకు వెళ్లే దారిలో బ్రిడ్జి నిర్మించాల్సిన ప్రదేశం

అర్వపల్లి : కాసర్లపహాడ్ గ్రామపంచాయతీ ఆవాసం తూర్పుతండాకు ఇటీవల బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. కానీ ఈ రహదారిలో కాసర్లపహాడ్ చెరువు అలుగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అయితే కాంట్రాక్టర్ రోడ్డు నిర్మించి బ్రిడ్జి నిర్మాణంలో జాప్యం చేస్తుండటంతో తండా గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల వచ్చిన భారీ వర్షాలకు చెరువు నిండి అలుగు పోస్తుండటంతో రాకపోకలకు తండావాసులు నానా అవస్థలు పడాల్సివచ్చింది.

నాలుగు రోజులు నిలిచిన రాకపోకలు..

ఇటీవల భారీ వర్షాలకు చెరువులు, కుంటలు నిండి అలుగుపోశాయి. కాసర్లపహాడ్ చెరువు అలుగుపోయడంతో తూర్పుతండా వాసులు ఈ అలుగు నుంచే రాకపోకలు సాగించాల్సి వచ్చింది. నీటి ఉధృతి ఎక్కువగా ఉండడంతో నాలుగు రోజుల పాటు రాకపోకలు నిలిచిపోయి తండావాసులు జల దిగ్బంధంలోనే ఉన్నారు. అయితే తండాకు బీటీ రోడ్డు నిర్మాణం, బ్రిడ్జి నిర్మాణం కోసం రూ. 2.10 కోట్లు మంజూరు కాగా రోడ్డు పనులు మాత్రమే పూర్తి చేశారు. బ్రిడ్జి నిర్మాణం కూడా వెంటనే చేపట్టాలని తండావాసులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

జల దిగ్బంధంలోనే ఉన్నాం



భారీ వర్షాలకు కాసర్లపహాడ్ చెరువు నిండి అలుగుపోసింది. చెరువు వరద ఉధృతంగా ఉండడంతో తూర్పుతండా వాసులం నాలుగురోజుల పాటు ఎటూ వెళ్లలేకపోయాం. నిత్యావసర సరుకులు లేక అలమటించాల్సి వచ్చింది.

– దరావత్ రమేష్, తండావాసి

బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



తూర్పుతండాకు బీటీ రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు కాగా కేవలం రోడ్డు మాత్రమే నిర్మించారు. బ్రిడ్జి నిర్మాణం పనులు ఇంత వరకు మొదలు పెట్టలేదు. ఇప్పటికైనా బ్రిడ్జిని వెంటనే నిర్మించాలి.

– కేతావత్ సైదులు, తండావాసి

సూర్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. ఆ తర్వాత యజ్ఞశాలలో మహాసౌరహోమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాదసత్రంలో ఆదిత్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకులు జనార్దన్‌స్వామి, గణపురం నరేష్, బీరవోలు ఇంద్రారెడ్డి, అర్చకులు వికాస్‌పాండే పాల్గొన్నారు.

ఇంటలిజెన్స్ సీఐ క్షేత్ర సందర్శన

జిల్లా ఇంటలిజెన్స్ సీఐ ప్రభాకర్ దంపతులు ఆదివారం క్షేత్రాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్ర విశిష్టతను క్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దన్‌స్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ దంపతులను సన్మానించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఒకే వేదికపై తిరుమలగిరి జెడ్పీహెచ్ఎస్1995-96 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు

వర్షం వస్తే చెరువును తలపించేలా..



చెరువును తలపిస్తున్న ఆత్మకూర్ మోడల్‌స్కూల్ (ఫైల్)

- వరద ముంపునకు గురవుతున్న మోడల్ స్కూల్, పశువైద్యశాల
- బిక్కుబిక్కుమంటూ చదువులు సాగిస్తున్న విద్యార్థులు
- నిమ్మకు నీరెత్తినట్లుగా అధికారుల తీరు



పశువైద్య శాల ఎదుట నిలిచిన వరదనీరు

ఆత్మకూరు (ఎస్)(సూర్యాపేట) : వానాకాలం వచ్చిందంటే చాలు మండల కేంద్రంలోని మోడల్ స్కూలు, పశువైద్యశాలలు వరద ముంపునకు గురికావాల్సిందే. ఏమాత్రం భారీ వర్షం కురిసినా ఈ రెండు ప్రదేశాలు చెరువును తలపిస్తాయి. రోజుల తరబడి చిత్తడిగా బురదగా ఉండి విద్యార్థులు నానా అవస్థలు పడతారు. పశువైద్య కేంద్రానికి పశువులను తోలుకువచ్చే రైతులు బురద నీటిలోనే రాకపోకలు సాగించాల్సిన దుస్థితి. ప్రధానంగా ఆత్మకూర్ (ఎస్) పెద్ద చెరువు అలుగు పారే వాగులో మోడల్ స్కూల్ భవనాన్ని నిర్మించారు. దీంతో ప్రతి ఏటా వర్షాకాలంలో పెద్ద చెరువుకు వరద వచ్చి అలుగు పోస్తుంది. ఈ నీరంతా అలుగుకుండా ప్రవహించి వాగు ద్వారా మోడల్ స్కూల్‌ను చుట్టుముట్టి కిందికి నశీంపేట చెరువులోకి వెళుతోంది. వర్షాకాలం వస్తే నిత్యం ఈ ప్రాంతమంతా బురదమయంగా మారుతుంది. ఇక భారీ వర్షం పడిందంటే మోడల్ స్కూలు చుట్టూ వరదచేరి చెరువును తలపిస్తుంది.

వానొస్తే పాఠశాలకు సెలవు

వరద నీరు చేరిన సమయంలో పలుమార్లు పాఠశాలకు సెలవు ప్రకటించిన రోజులు ఉన్నప్పటికీ అధికారులు మాత్రం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం లేదు. వరద నీరు ఈ భవనాన్ని చుట్టుముట్టకుండా ఉండేలా నివారణ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈ భవనం నిర్మించిన ప్రాంతమంతా చౌడు రేగడి నేల. భవనం భారీ వర్షాల సమయంలో వచ్చే వరదల తాకిడికి ఎలా ఉంటుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక మండల పశు వైద్య కేంద్రం కూడా లోతట్టు ప్రాంతంలో ఉండడంతో వర్షపు నీరంతా ఈ కేంద్రం చుట్టూ చేరి ఆవరణలోకి కూడా వెళుతుంది. ప్రతి ఏటా ఈ రెండు చోట్ల ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు.

నేడు కంటి వైద్యశిబిరం

భానుపురి (సూర్యాపేట) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో సోమవారం వరంగల్‌కు చెందిన శరత్ మాక్సి విజన్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండ శ్యాంసుందర్ రెడ్డి, సుధ గాని నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే వైద్య పరీక్షలకు పెన్షనర్లు, ఆరోగ్యశ్రీ కార్డు కలవారు, జర్నలిస్టులు తమ హెల్త్ కార్డులను వెంట తెచ్చుకొని వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

ఉద్యమాలకు దిక్సూచి ఏచూరి

అర్వపల్లి: వామపక్ష ఉద్యమాలకు సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి దిక్సూచిలా ఉన్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. మండల పరిధిలోని రామన్నగూడెంలో శనివారం రాత్రి జరిగిన ఏచూరి సంతాప సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నాగార్జున్ రెడ్డి, నాయకులు వజ్జె శ్రీను, యాదగిరిరావు, వజ్జె వీరయ్య, శిగ వెంకన్న, కృష్ణయ్య, వజ్జె వెంకన్న, సంపతి వెంకన్న, వినయ్, జానయ్య, సైదులు, సాయి, రాములు, సుధాకర్, వెంకన్న పాల్గొన్నారు.

వెలిశాలలో ఏచూరికి నివాళి

తిరుమలగిరి : సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తామని సీపీఎం నాయకులు అన్నారు. తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కడారి లింగయ్య, ధూపటి రాములు, చిత్తలూరి సోమయ్, లింగయ్య చిత్తలూరి నర్సయ్య, పాల బిందెల సోమయ్య, దూపతి లింగయ్య,ఏపూరి రామ్మూర్తి పాల్గొన్నారు.

'స్వచ్ఛత'పై ప్రత్యేక దృష్టి



వట్టిఖమ్మంపహాడ్‌లోని మురుగు కాలువలో చెత్తాచెదారం తొలగిస్తున్న సిబ్బంది



వాల్యతండాలో మురుగు గుంతల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్న పంచాయతీ కార్యదర్శి

- గ్రామాల్లో వ్యాధుల నివారణ దిశగా చర్యలు
- ప్రతిరోజూ డ్రెయినేజీలను శుభ్రం చేస్తున్న పంచాయతీ సిబ్బంది

చివ్వెంల : గత కొద్ది రోజులుగా విస్తారంగా వానలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గ్రహించిన పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు మండల పరిధిలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు శ్రీకారం చుట్టారు. పంచాయతీ సిబ్బందితో కలిసి పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నం అయ్యారు. ఎప్పటికప్పుడు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు. వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.

ప్రతి రెండు రోజులకు ఒకసారి..

చివ్వెంల మండలంలో మొత్తం 31 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మొత్తం 33 వేల జనాభా ఉన్నారు. అయితే ఆయా గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. గ్రామాల్లో ప్రతి రెండు రోజులకు ఒకమారు డ్రెయినేజీలను శుభ్రం చేస్తున్నారు. ఎక్కడ కూడా మురుగు నీరు నిలువకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పెంటకుప్పల తొలగింపు, ప్రధాన రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు లేకుండా చూడడం, రోజూ ఉదయం ట్రాక్టర్ ద్వారా చెత్తను సేకరించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. మురుగు నీటిలో లార్వా నివారణకు టిమోఫోస్ ద్రావణం వేస్తున్నారు.

రోజువారీ కార్యక్రమాలు...

ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో రోజువారీ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మురుగు నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం , వీధుల్లో మురుగు నీరు నిలువకుండా చేయడం, పాతటైర్లలో, డబ్బాల్లో, డ్రమ్ముల్లో రోజుల తరబడి నిలువ ఉన్న నీటిని పారబోయడం, పాడుబడిన భవనాలను కూల్చడం, పాఠశాలల్లో పిచ్చిమొక్కలను తొలగించి, దోమల మందు పిచికారీ చేయడం వంటి పనులు చేపడుతున్నారు. దీంతో పాటు వ్యాధుల నివారణ నిమిత్తం గ్రామీణులకు రోగాలపై అవగాహన కల్పిస్తున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటునే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని సూచిస్తున్నారు.

పారిశుద్ధ్యంపై దృష్టి సారించాం

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాం. వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశాం. ఎక్కడ చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. పారిశుద్ధ్య సమస్య పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాం.

– సీహెచ్. సంతోష్ కుమార్, ఎంపీడీఓ

తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే మందుల సామేల్

అర్వపల్లి: నియోజవక్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పేర్కొన్నారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఆదివారం రాత్రి వివిధ వార్డుల్లో పర్యటించి మాట్లాడారు. గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా రోడ్ల సమ్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. గోదావరి జలాలు కూడా త్వరలో రానున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గుడిపల్లి వెంకట్‌రెడ్డి, దాసరి సోమయ్య, నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్, కుంభం మధు, బింగి కృష్ణమూర్తి, జలేందర్, బైరబోయిన మహారాజు, ఎల్లెంల కొమిరెల్లి, కుంభం సత్తయ్య, విక్రం పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి మాస్‌లైన్ పార్టీలో చేరిక

భానుపురి (సూర్యాపేట) :పట్టణంలోని సుందరయ్యనగర్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ సమక్షంలో ఆదివారం ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో మాస్‌లైన్ పార్టీ చేస్తున్న ప్రజా పోరాటాలను చూసి ప్రజలు పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో శేషగిరి వెంకన్న, సైదులు, ఆనందు, రేణుక, పున్నమ్మ, రాజేశ్వరి, పరుశురాం, రమేష్, సరస్వతి, కొత్తపల్లి రేణుక, కార్మికుల వెంకన్న, ఎర్ర అఖిల్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కుంటుపడుతోంది

గరిడేపల్లి: గ్రామ అభివృద్ధి కుంటుపడుతోందని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్కే యాకూబ్ డిమాండ్ చేశారు. ఆదివారం గరిడేపల్లి మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాల్లో సర్పంచ్‌లు లేక పారిశుద్ధ్యం పడకేసిందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొన్ని గ్రామాల్లో తాగునీటి పైపులైన్లు లీకేజీ అయి డ్రెయినేజీ వాటర్ కలుస్తున్నాయన్నారు.

అన్నదానాలు.. ప్రత్యేక పూజలు



సూర్యాపేట : విద్యానగర్‌లో గణపతి హోమంలో పాల్గొన్న భక్తులు



సూర్యాపేట : ఇందిరమ్మ ఆస్పత్రి సమీపంలో అన్నదానం



తిరుమలగిరి: పూజల్లో పాల్గొన్న భక్తులు



నూతన్‌కల్ : వెంకెపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



తుంగతుర్తి : శారదనగర్‌లో అన్నదానం చేస్తున్న వరుణ్‌రావు



నాగారం మండలంలో..



అడివెంలలో డాక్టర్ రేఖను సన్మానిస్తున్న మండప నిర్వాహకులు



జాజిరెడ్డిగూడెంలో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే సామేలు



మద్దిరాల మండలం కుక్కడంలో..



ఆత్మకూరు (ఎస్) : ఏపూరులో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



పెన్‌పహాడ్ మండలంలో..



చివ్వెంల : గణేశ్ మండపం వద్ద పూజలు చేస్తున్న భక్తులు